

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

## కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

సోమవారం 20-10-2025 పేజీలు : 9

### వెంకటేశ్వర స్వామి

## ఆలయానికి వస్తా

- క్యాబినెట్‌లో జరిగిన ప్రతీ అంశాన్నిచెబుతా
- మీరే డేట్ టైమ్ చెప్పండి
- మాజీ మంత్రి హరీష్ రావుకు

**రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సవాల్**

కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 19( ప్రజాజ్యోతి): సిద్ధిపేట వెంకటేశ్వర స్వామి ఆలయానికి రానున్న శనివారం వస్తా. నా తల్లిదండ్రులపై ప్రమాణం చేసి, క్యాబినెట్‌లో జరిగిన ప్రతి అంశాన్ని స్వామి సాక్షిగా చెబుతా," అని మంత్రి అడ్లూరి మాజీ మంత్రి హరీష్ రావ్ కు సవాలు విసిరారు.రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాజీ మంత్రి హరీష్ రావు చేసిన వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. ఆదివారం కరీంనగర్ లో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి అడ్లూరి మాట్లాడుతూక్యాబినెట్‌పై అవహేళన చేయడం హరీష్ రావు కు తగదన్నారు.రాష్ట్ర క్యాబినెట్‌లో ప్రజా సంక్షేమం, విద్య, బీసీ రిజర్వేషన్లు, దళిత సంక్షేమం వంటి అంశాలపై లోతుగా చర్చ జరిగిందని మంత్రి తెలిపారు."దళిత, బీసీ, బలహీన వర్గాలకు ప్రాధాన్యం ఇచ్చే క్యాబినెట్ ఇది. అలాంటి క్యాబినెట్‌పై 'దండుపాళ్యం' అని అవహేళన చేయడంసరైంది కాదన్నారు.

మిగతా 6లో...

### కరీంనగర్ అర్బన్ బ్యాంక్ ఎన్నికల బరిలో

## బీజేపీ ప్యానల్

- కేంద్ర మంత్రి బండి సంజయ్ పై ఒత్తిడి తెస్తున్న బీజేపీ శ్రేణులు
- రేపో ఎల్లుండో తుది నిర్ణయం తీసుకోనున్న బండి సంజయ్

మిగతా 3లో...

भा. ज. पा.





# పత్తి రైతుల ఆశలు ఆవిరి

**కొనరావుపేట: అక్టోబర్.19(ప్రజా జ్యోతి):** కోనరావుపేట మండలంలో ఇటీవల కురిసిన వానలతో పత్తి పంటకు అధిక నష్టం వాటిల్లింది. చేలల్లోనీళ్ల నిలిచి పంట మొత్తం ఎర్రబడింది. ఈ ఏడాది పత్తి పంట ఆశాజనకంగా ఉండడంతోదిగుబడి అధికంగా వస్తుందని రైతులు ఆశించారు. మరో పది రోజుల్లో పంటచేతికందుతుందని అనుకుంటున్న సమయంలో అధికంగా కురిసిన వానలతో పంటకు తీవ్రనష్టం కలిగింది. దీంతో రైతుల ఆశలు ఆవిరయ్యాయి.పంట చేతికొచ్చే సమయంలో కురిసిన భారీ వర్షాలు చేలల్లో నీళ్ల నిల్వడంతో ఎర్రబారిన పత్తి క్వింటాలు రూ.5 వేలకే అడుగుతున్న వ్యాపారు లురైతులకు పెట్టుబడి రాని దుస్థితి.మండలంలోని గ్రామీణ ప్రాంత రైతులకు పత్తి పంట ప్రధానమైనది. ఈ ఏడాది పంట ఆశాజనకంగా ఉండడంతో దిగుబడి అధికంగా వస్తుందని రైతులు ఆశించారు.

మిగతా 3లో...



### ఎవరు ఎన్ని కుట్రలు చేసినా

## అభివృద్ధిని ఆపలేరు

**రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్**

మిగతా 4లో...

# ఐకెపి హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**ఏఐటీయూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాల్ రాజు**

**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 19( ప్రజాజ్యోతి):** రాష్ట్రవ్యాప్తంగా ఐకెపి కోఆపరేటివ్ సొసైటీ సెంటర్స్ లలో పనిచేస్తున్న హమాలీ కార్మికులందరికీ ప్రభుత్వం ప్రత్యేకమైన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి హమాలీల అందరికీ ఒకే రకమైన కూలి రేట్లు ఇవ్వాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాల్ రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కరీంనగర్ నగరంలోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో జిల్లా ఐకెపి కోఆపరేటివ్ సొసైటీ సెంటర్స్ హమాలీ కార్మిక సంఘం జిల్లా జనరల్ బాడీ సమావేశం అధ్యక్షులు నెల్లి రాజేశం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశమునకు ముఖ్యఅతిథిగా హాజరైన బాల్ రాజు మాట్లాడుతూ ఐకెపి కోఆపరేటివ్ సొసైటీ సెంటర్స్ లలో కార్మికులందరికీ కనీస మౌలిక సదుపాయాలు ప్రభుత్వం కల్పించాలన్నారు. ఐకెపి కో-ఆపరేటివ్ సొసైటీ సెంటర్లలో పనిచేసే కార్మికులకు కూడా ఆ కూలి రేట్లు వర్తింపచేయాలని, ఈ ఎస్ ఐ పి ఎఫ్ సౌకర్యాన్ని కల్పించాలని బాల్ రాజు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికుల,కర్షకుల సంక్షేమం వారి హక్కుల పరిరక్షణ కనీస వేతనాల కోసం పోరాటాలు నిర్వహించే ప్రతి కార్మికులకు సిపిఐ అండగా ఉంటుందని, శ్రమకు తగ్గ ఫలితం ఉండాలంటే కార్మికులంతా ఐక్యంగా ఉండాలని ఆకాంక్షించారు.కార్మికులందరికీ అత్యంత




భరోసా కల్పించే జెండా ఎర్రజెండా మాత్రమేనని, కార్మికుల హక్కులను కాల రాస్తే పాలక ప్రభుత్వాలపై కార్మికుల తో కలిసి పోరాటాలు నిర్వహిస్తామని పంజాల శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఐకేపీ, కో - ఆపరేటివ్ సొసైటీ సెంటర్స్ హమాలీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు నెల్లి రాజేశం,ప్రధాన కార్యదర్శి కటికరెడ్డి బుచన్న యాదవ్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి పిట్టల సమ్మయ్య,హమాలీ కార్మిక సంఘం జిల్లా నాయకులు జంగం లింగయ్య, ఓజ్జ కొమురయ్య, మొగిలిపాలెం మల్లేశం, నాళం భూమయ్య,గంగుల ఐలయ్య,పినిశెట్టి రాజు,గుర్తురి శ్రీనివాస్, శాతరాజు సంపత్, బోయిని సంజీవ్,మెరుగు కొమురయ్య,గజ్జె అంజయ్య,సాగంటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# బీర్ పూర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఎండోమెంట్ సభ్యుల నూతన నియామకం

**బీర్ పూర్, అక్టోబర్ 19, (ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం ట్రస్ట్ బోర్డ్ నూతన కార్యవర్గాన్ని మూడేళ్ల కాలం పాటు నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. నియామకం అయిన ట్రస్ట్ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందజేసి తమ నియామకానికి సహకరించిన సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ట్రస్ట్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు, మాజీ ఏఎంసీ ఛైర్మెన్ కొలుగురి దామోదర్ రావు, సుఫీన్, ఆడేపు రవి, రవి గౌడ్, హరీష్, నక్కల రవీందర్ రెడ్డి, బక్కశెట్టి ఆంజనేయులు, బొలిశెట్టి గంగారెడ్డి, కప్పల శ్రీకాంత్,ఆలయ నూతన ట్రస్టు సభ్యులు



చిర్నేని శ్రీనివాస్,యశోద రమేష్, గుమ్మడి రమేష్, పూడూరి గంగమని, చల్లా లక్ష్మణ్, ధావన్ పెల్లి జగన్మోహన్, చెక్కపల్లి సత్యం, చల్ల లక్ష్మణ్, ఎనిగంటి సతీష్, చెట్టుపల్లి సత్యనారాయణ, చెన్న గంగాధర్, సామ్రాట్, భీమనాతి లవన్, అల్లెపు సురేందర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గుండె పోటుతో మృతి చెందిన మెకానిక్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**- రాష్ట్ర అధ్యక్షుడు తొడెటి బాబు**



**కోరుట్ల అక్టోబర్ 19, ప్రజాజ్యోతి:** ఈమధ్యనే గుండె పోటుతో మృతి చెందిన మెకానిక్ సిరికొండ బాలరాజు కుటుంబానికి కోరుట్ల మెకానిక్ సంఘం, తెలంగాణ టూ వీలర్ మెకానిక్ వెల్ఫేర్ సొసైటీ పక్షాన డెభై వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈసందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ఆల్ టూ వీలర్ మెకానిక్స్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు తొడేటి బాబు మాట్లాడుతూ మెకానిక్ ల కష్టాలు నిరంతరం ఆయిల్ గ్రీస్ పెట్రోల్ పొగ వలన అనారోగ్యం పాలై అనేక మంది మెకానిక్ లు అర్ధాంతరంగా చనిపోతున్నారని వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. తమ వెల్ఫేర్ సొసైటీ నుండి ఎంత చేసిన తక్కువే అని అందరం కలిసి డెభై వేల రూపాయలు బాలరాజు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం మెకానిక్ లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి తమ సమస్యలు పరిష్కరించాలని, చనిపోయిన మెకానిక్ కుటుంబానికి ఔట్ సోర్సింగ్ ఉద్యోగం, పిల్లల చదువులు లకు ప్రభుత్వం తోడ్పాటు అందించాలని బాబు కోరారు. ఈకార్యక్రమంలో తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్, మెకానిక్స్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాసం రాంప్రసాద్, కోరుట్ల గౌరవ అధ్యక్షుడు అడేపు శంకర్,పొలాస నరేష్, రాష్ట్ర కార్యదర్శి ఎం డి ముజమ్మిల్, సాబిర్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కటుకం గోవర్ధన్, అల్లే రమేష్,వడ్లకొండ రమేష్,మండలోజి అంజయ్య, ఆర్మూర్ రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం

**కొడిమ్యాల ప్రీమియర్ లీగ్ (కేపీఎల్) ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే**

**కొడిమ్యాల,అక్టోబర్ 19,(ప్రజాజ్యోతి):** క్రీడలుమానసికఉల్లాసంతోపాటు,శారీరకదారుఢ్యానికి దోహదపడతాయని



ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం వేదికగా కీ.శే.మేన్నేని ప్రేమలత-మురళీధర్ రావు స్మారకార్థం నిర్వహించిన క్రికెట్ లీగ్ ముగింపు కార్యక్రమంలో మాట్లాడారు. సెప్టెంబర్ 21నుంచి ప్రారంభమైన కొడిమ్యాల ప్రీమియర్ లీగ్ (కేపీఎల్) అక్టోబర్ 1న ముగియగా చివరిరోజు రాయల్ సూపర్ కింగ్స్ గోల్కొండ రాజు టీం,పిడుగు అనిల్ రెడ్డి టీం జట్ల మధ్య హోరాహోరీగా సాగిన ఫైనల్ మ్యాచులో రాయల్ సూపర్ కింగ్స్ జట్టు విన్నర్ గా,పిడుగు అనిల్ రెడ్డి టీం రన్నర్ గా నిలిచింది.గెలుపొందిన జట్లకు ప్రథమ బహుమతిగా రూ.22,222 వేలు,ద్వితీయ బహుమతిగా రూ.11,111 వేలు,మూడవ బహుమతిగా రూ.5,555 వేలు,నాల్గవ బహుమతిగా రూ.3,333 వేల నగదుతో పాటు షీల్డులను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,మెయిన్ స్పాన్సర్ సింగిల్ విండో చైర్మన్ మెన్నేని రాజనర్సింగరావు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యానికి దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మోహనచారి,లక్ష్మణ్,సురేందర్‌రెడ్డి,డేవిడ్‌సన్,రాకేష్,మహేష్,నాగార్జున,శేఖర్,హుజు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమర వీరుడు ప్రమోద్ కు ప్రగాఢ సంతాపం

**- నివాళులు అర్పించిన భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణశాఖ**

**కోరుట్లఅక్టోబర్ 19 ప్రజాజ్యోతి:** తెలంగాణలో శాంతి భద్రతల విషయంలో



పోలీసుల ప్రాణాలకే రక్షణ కరువైన దుస్థితి తెలంగాణ రాష్ట్రంలో నెలకొనడం తీవ్ర విచారకరం. ఇంతకు ముందు నేరచరిత్ర కలిగిన హంతకుల పట్ల ఉదాసీనత సమాజంలో శాంతిభద్రతలకు మరింత విఘాతకలుగుతుందనీ ప్రజల భద్రత అయోమయంలో పడుతుందనీ విధి నిర్వహణలో ఉన్న ఒక యువ కానిస్టేబుల్ ప్రమోద్ ను చంపడమే కాకుండా మరో ఎస్సై ను కూడా చంపేందుకు ప్రయత్నం చేసిన రియాజ్ ను ఇప్పటికి పట్టుకోకపోవడం ఆందోళన కలిగిస్తున్నదనీ దీనికంతటికి ఘటన జరిగి ఇంత సమయం గడిచినా కూడా హంతకుడు రియాజ్ ను పట్టుకోకపోవడం, ఎన్కౌంటర్ చేయకపోవడం అనేది ఓటు బ్యాంకు రాజకీయాలకు పరాకాష్టగా భావించాల్సి ఉంటుందనీవిధి నిర్వహణలో అత్యుత్తమ కర్తవ్యం నిర్వహిస్తున్న ఒక కానిస్టేబుల్ హత్యకు గురైతే స్పందించేందుకు అటు ఉద్యోగ సంఘాలు కానీ,మానవ హక్కులు కానీ స్పందించకపోవడం చాలా బాధాకరం అనిచేతిలో మారణ ఆయుధాలు ధరించి తిరుగుతున్న వ్యక్తికి ఉగ్రవాదిని మించిన క్రూరమైన మనస్తత్వం ఉందనే విషయం ప్రతి ఒక్కరూ గ్రహించాలనీ హంతకుడి కులము, లేక మతము చూసి భయపడకుండా, జరిగిన దుర్మార్గాన్ని ముక్తకంఠంతో ఖండించాలనీ జరిగిన దారుణానికి జవాబు చెప్పాలనీ బాధితులకు బాసటగా నిలవాలనీ విధి నిర్వహణలో ఉన్న ప్రమోద్ ను అత్యంత క్రూరంగా చంపడం తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఒక నరహంతకుడి చేతిలో హత్యకు గురైన ప్రమోద్ కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండు కోట్ల రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించి, వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలనీ,భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్, తెలిపారు. ఉగ్రవాద మనస్తత్వం కలిగిన నరహంతకుడు రియాజ్ ను ఎన్కౌంటర్ చేయడమే ప్రమోద్ కు అసలయిన నివాళి అని తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి బాధిత కుటుంబానికి 2కోట్ల ఎక్స్‌గ్రేషియా మరియు కుటుంబం లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ప్రకటించాలని భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణశాఖ తరుపున డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో ప్రాణాలకు తెగించి పోరాడిన ప్రమోద్ ఆత్మకు శాంతి కలగాలని తనను కోల్పోయిన కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరున్నారు. ఇట్టి కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ ప్రధాన కార్యదర్శి ఎర్ర రాజేందర్, ఉపాధ్యక్షులు, ఉప్పులూటి రాఘవులు, ఒళ్ళోజి నగేశ్, మైదం సత్యనారాయణ, విరుమల్ల ధనంజయ్,మాసం ప్రసాద్, సడిగే మహేష్, నెమూరి విజయ్, రాధారపు సత్య నారాయణ, కచ్చు రమేష్, గడ్డం రాజ శేఖర్, చింతకింది గోపాల్,దమ్మ సంతోష్,గిన్నెల అశోక్,ఎం.ఎస్ అక్మల్. గోనె రాజారాం, రాహుల్ గౌడ్, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పత్తి రైతుల ఆశలు ఆవిరి

**కొనరావుపేట: అక్టోబర్.19(ప్రజా జ్యోతి):** కోనరావుపేట మండలంలో



ఇటీవల కురిసిన వానలతో పత్తి పంటకు అధిక నష్టం వాటిల్లింది. చేలల్లోనీళ్లు నిలిచి పంట మొత్తం ఎర్రబడింది. ఈ ఏడాది పత్తి పంట ఆశాజనకంగా ఉండడంతోదిగుబడి అధికంగా వస్తుందని రైతులు ఆశించారు. మరో పది రోజుల్లో పంటచేతికందుతుందని అనుకుంటున్న సమయంలో అధికంగా కురిసిన వానలతో పంటకు తీవ్ర-నష్టం కలిగింది. దీంతో రైతుల ఆశలు ఆవిరయ్యాయి.పంట చేతికొచ్చే సమయంలో కురిసిన భారీ వర్షాలు చేలల్లో నీళ్లు నిల్వడంతో ఎర్రబారిన పత్తి క్వింటాలు రూ.5 వేలకే అడుగుతున్న వ్యాపారులురైతులకు పెట్టుబడి రాని దుస్థితి.మండలంలోని గ్రామీణ ప్రాంత రైతులకు పత్తి పంట ప్రధానమైనది. ఈ ఏడాది పంట ఆశాజనకంగా ఉండడంతో దిగుబడి అధికంగా వస్తుందని రైతులు ఆశించారు. మరో పది రోజుల్లో పంట చేతికందుతుందని అనుకుంటున్న సమయంలో అధికంగా కురిసిన వానలతో పంటకు తీవ్ర నష్టం కలిగింది. తడిసిన పత్తిని విక్రయించేందుకు మార్కెట్ కు తీసుకెళ్తే రూ.5 వేలకే క్వింటాల్ అడుగుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్కువ ధరకు అమ్మితే పెట్టిన పెట్టుబడి కూడా రాదని ఆందోళన చెందుతున్నారు. తీరా పంట చేతికందే సమయంలో భారీ వర్షాలు రైతులను పూర్తిగా కష్టాల్లోకి నెట్టాయి.మండలంలో ఈ ఏడాది పత్తిఎక్కువగా సాగు చేశారు.మండలంలో ఈ ఏడాది 25వేల ఎకరాలలో పత్తిసాగుచేశారు.మామిడిపల్లి,నిమ్మపల్లి ,సుద్దాల,బావుసాయిపేట,కనగర్తి, ధర్మారం గ్రామాల్లో ఇటీవల కురిసిన వానలతో పత్తి పంటకు అధిక నష్టం వాటిల్లింది. చేలల్లో నీళ్లు నిలిచి పంట మొత్తం ఎర్రబడింది. ఈ ఏడాది పత్తి పంట ఆశాజనకంగా ఉండడంతో దిగుబడి అధికంగా వస్తుందని రైతులు ఆశించారు. మరో పది రోజుల్లో పంటచేతికందుతుందని అనుకుంటున్న సమయంలో అధికంగా కురిసిన వానలతో పంటకు తీవ్ర-నష్టం కలిగింది. దీంతో రైతుల ఆశలు ఆవిరయ్యాయి.మామిడిపల్లి, కనగర్తి గ్రామాల్లో ఈ ఏడాది రైతులు ఎక్కువగా పత్తిసాగు చేశారు. ఈ పంట ఆశాజనకంగా ఉండడంతో తాము చేసిన అప్పులు తీరుతాయని అన్నదాతలు భావించారు. కానీ ఊహించని రీతిలో వర్షాలు వచ్చిరైతుల ఆశలను ఆవిరి చేశాయి. వర్షాలతో పత్తి పంటకు తీవ్ర నష్టం జరిగినా అధికారులు మాత్రం రైతులను ఆదుకునేందుకు ఎలాంటి చర్యలు చేపట్టడంలేదు.వ్యాపారులు ముందుకు రావడంలేదు. దీంతో రైతులు తక్కువ వానలకు పంట తడిసి ముద్దయి.. నలుపు రంగులోకి మారడంతో దానిని కొనేందుకుధరకు అమ్ముతూ నష్టాల పాలవుతున్నారు. పెట్టిన పెట్టుబడి రాకపోవడంతో అప్పులను ఎలా తీర్చాలో తెలియడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.**పెట్టుబడి రాని పరిస్థితి ఉంది: కట్లే పర్శరాములు, ధర్మారం**పది ఎకరాల్లో పత్తిని సాగు చేశా. పెట్టుబడి మూడు లక్షలి అయింది. వానలకు పంట మొత్తం తడిసిపోయి రంగు మారింది. వ్యాపారులు దానిని కొనేందుకు ముందుకొస్తలేరు. అప్పులు చేసి పంటను సాగు చేశాను.ఇప్పుడు పెట్టుబడి రాని పరిస్థితి నెలకొన్నది. ప్రభుత్వం మద్దతు ధర ఇచ్చిఆదుకోవాలి.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోండి

**- కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు**

**మల్లాపూర్ అక్టోబర్ 19,ప్రజాజ్యోతి:** ప్రభుత్వం ఏర్పాటు చేసిన



మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలని రైతుల సద్వినియోగం చేసుకోవాలని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు పేర్కొన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడుపుల లావణ్య-నర్సయ్యలతో కలిసి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే లభిస్తుందని, మొక్కజొన్న రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులకు ఏలాంటి ఆటంకాలుగా కలగాకుండా వసతులు ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# దీపావళి పండుగను సురక్షితంగా జరుపుకోవాలి

**-అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి**



**వేములవాడ, అక్టోబర్ 19, (ప్రజాజ్యోతి):** వేములవాడ ప్రజలకు, పోలీసు సిబ్బందికి అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి సురక్షితంగా, ప్రశాంతంగా, ప్రమాదరహితంగా జరుపుకునేందుకు అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి ఆదివారం ఆధ్వర్యంలో వేములవాడ పోలీస్ విభాగం ప్రత్యేక భద్రతా మార్గదర్శకాలు జారీ చేసింది. అగ్నిప్రమాదాలు, గాయాలు, శబ్ద కాలుష్యాన్ని నివారించేందుకు ప్రజలు బాధ్యతాయుతంగా పండుగను జరుపుకోవాలని సూచించారు. **బాణసంచా భద్రతా సూచనలు:** లైసెన్స్ పొందిన విక్రేతల వద్ద నుంచే పటాకులు కొనుగోలు చేయాలి.బహిరంగ ప్రదేశాలలో మాత్రమే పటాకులు కాల్చాలి. మండే పదార్థాలకు దూరంగా ఉండాలి.సింథటిక్ దుస్తుల కంటే కాటన్ దుస్తులు ధరించాలి. పిల్లలు పెద్దల పర్యవేక్షణలో మాత్రమే పటాకులు కాల్చాలి.నీరు, ఇసుక లేదా అగ్నిమాపక యంత్రం సమీపంలో ఉంచాలి.'డడ్' క్రాకర్లను తిరిగి వెలిగించరాదుబీ 15-20 నిమిషాల తరువాత నీటిలో నానబెట్టాలి.ఇళ్లలో, టెర్రస్‌లపై లేదా మూసివేసిన ప్రదేశాలలో పటాకులు పేల్చరాదు. మనుషులపై లేదా జంతువులపై పటాకులు విసరరాదు. **దీపాలు లైటింగ్ భద్రత:** దీపాలు, కొవ్వొత్తులను స్థిరమైన, మండని ఉపరితలాలపై ఉంచాలి. కర్టెన్లు, కాగితపు అలంకరణలు, విద్యుత్ వైర్లకు దూరంగా ఉంచాలి.వెలిగించిన దీపాలను పర్యవేక్షణ లేకుండా వదిలిపెట్టరాదు.నాణ్యత కలిగిన విద్యుత్ లైట్లు మాత్రమే వాడాలి. సాకెట్లను ఓవర్‌లోడ్ చేయరాదు. **శబ్దం, పర్యావరణ పరిరక్షణ:** సుప్రీంకోర్టు ఆదేశించిన సమయ పరిమితులను పాటించాలి. ఆసుపత్రులు, విద్యాసంస్థల సమీపంలో పటాకులు పేల్చరాదు.పర్యావరణహిత గ్రీన్ క్రాకర్లు వాడటానికి ప్రజలను ప్రోత్సహించారు.

# కరీంనగర్ అర్బన్ బ్యాంక్ ఎన్నికల బరిలో బీజేపీ ప్యానల్

**- కేంద్ర మంత్రి బండి సంజయ్ పై ఒత్తిడి తెస్తున్న బీజేపీ శ్రేణులు**

**-రేపో ఎల్లుండో తుది నిర్ణయం తీసుకోనున్న బండి సంజయ్**

**కరీంనగర్ బ్యూరో,అక్టోబర్ 19( ప్రజాజ్యోతి):** కరీంనగర్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఎన్నికల షెడ్యూల్ వెలువడింది. రేపటి నుండి నామినేషన్ల పర్వం మొదలు కానుంది. నవంబర్ 1న ఎన్నికలు జరగబోతున్నాయి. కాంగ్రెస్ తరపున ప్యానెల్ ను నిలబెట్టేందుకు ఆ పార్టీ సిద్ధం కావడంతో భారతీయ జనతా పార్టీ సైతం ప్యానల్ ను బరిలోకి దింపాలని ఆ పార్టీ శ్రేణుల నుండి ఒత్తిళ్లు వస్తున్నాయి. ఈ మేరకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పై ఆయా శ్రేణులు ఒత్తిడి తెస్తున్నాయి. ఈ నేపథ్యంలో బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి అధ్యక్షతన జిల్లా ముఖ్య నేతలు ఆదివారం పార్టీ మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ నివాసంలో సమావేశమై అర్బన్ బ్యాంకు ఎన్నికల్లో ప్యానెల్ ను బరిలో దింపే అంశంపై సుధీర్ఘంగా చర్చించారు. గంగాడి క్రిష్ణారెడ్డి, బాస సత్యనారాయణతోపాటు మాజీ మేయర్లు సునీల్ రావు, డి.శంకర్, వాసాల రమేశ్, కోమల ఆంజనేయులు, ఓదెలు, బోయినిపల్లి ప్రవీణ్ రావు. కన్నె క్రిష్ణ తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఎన్నికల్లో బీజేపీ పక్షాన ఇండిపెండెంట్ ప్యానెల్ ను బరిలో దించేతేనే బాగుంటుందనే అభిప్రాయాన్ని మెజారిటీ నేతలు వ్యక్తం చేశారు. ఈ విషయంలో బండి సంజయ్ పట్ల అర్బన్ బ్యాంక్ ఓటర్లకు సానుకూలత ఉందని, ఎన్నికల్లో ప్యానెల్ గెలుపుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు.వాస్తవానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ రాజకీయాల్లోకి వచ్చాక తొలిసారి ప్రజాప్రతినిధిగా చేపట్టిన పదవి కరీంనగర్ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ మాత్రమే. అర్బన్ బ్యాంకు డైరెక్టర్ గా ఉన్న సమయంలోనే కరీంనగర్ కోఆపరేటివ్ బ్యాంకు సహా పలు బ్యాంకులను నష్టాల సాకుతో మూసివేసేందుకు రిజర్వ్ బ్యాంక్ చర్యలు చేపట్టింది. ఆ సమయంలో బ్యాంకు ఛైర్మన్ గా ఉన్న డి.శంకర్ తో కలిసి డైరెక్టర్ బండి సంజయ్ అర్బన్ బ్యాంకును కాపాడటంలో కీలక పాత్ర పోషించారు. రుణాల రికవరీలో ముందంజలో నిలిపారు. అవినీతి, అక్రమాలకు తావులేకుండా బ్యాంకు సేవలు కొనసాగించడంలో కీలక పాత్ర పోషించారు. అర్హులైన వారందరికీ రుణాలు వచ్చేలా చేశారు. సంజయ్ డైరెక్టర్ గా ఉన్న సమయంలోనే అత్యధికంగా అర్బన్ బ్యాంకు సభ్యత్వం ఇప్పించారు. ప్రస్తుతం కరీంనగర్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకులో 9,600 మంది ఓటర్లున్నారు. వీరిలో అత్యధిక మంది ఓటర్ల బండి సంజయ్ పట్ల అభిమానం ఉన్నవారేనని అర్బన్ బ్యాంకు ఓటర్లు చెబుతున్నారు. అర్బన్ బ్యాంకు లో అవినీతి, అక్రమాలు తగ్గాలంటే బీజేపీ పక్షాన ప్యానెల్ ను బరిలోకి దింపాలని కోరుతున్నారు. ఈ మేరకు బండి సంజయ్ కు, బీజేపీ నాయకులకు ఫోన్లు చేసి ఒత్తిళ్లు తెస్తున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని జిల్లా బీజేపీ నాయకులు ఆదివారం సమావేశమై పోటీ చేసే అంశంపై చర్చించారు. బీజేపీ శ్రేణులు, అర్బన్ బ్యాంకు ఓటర్ల మనోభావాలను సైతం కేంద్ర మంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకెళ్లారు. బీజేపీ పక్షాన ప్యానెల్ ను బరిలో దింపాలనే భావనను వారు వ్యక్తం చేసినట్లు తెలిసింది. అయితే ఈ విషయంపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. రేపు లేదా ఎల్లుండి ఈ విషయంపై తుది నిర్ణయం ప్రకటించే అవకాశాలున్నాయి.

# త్రయోదశి పర్వదినం పురస్కరించు కొని ప్రత్యేక పల్లకి సేవ

**అఖండ నవజ్యోతి కార్తీక దీపారాధన ప్రారంభం**



**జగిత్యాల టౌన్ ,అక్టోబర్19, ప్రజాజ్యోతి:** జగిత్యాల పట్టణములో ని చింతకుంట చెరువు సమీపంలో కోలువై ఉన్న శ్రీ సూర్య దేవాలయం లో 2025అక్టోబర్ 19 ఆదివారం (భానువాసరే ఆశ్వీయుజ మాసం శుక్ల పక్షం త్రయోదశి పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో సూర్య భగవానుని కి ప్రత్యేక పూజలు చేశారు అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహిచారు.తదుపరి దేవాలయములో అఖండ నవ జ్యోతి కార్తిక దీపారాధన ప్రారభించారు.2025 అక్టోబర్19 నుండి మొదలు కొని తేదీ:2025 నవంబర్ 18 ధన్వంతరి జయంతి వరకు నెల రోజులు దీపం వెలుగుతు ఉంటుంది అని తెలిపారు.ఈ కార్యక్రమములో ఫౌండర్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న,వోడ్నాల శ్రీనివాస్, మేనేజంగ్ ట్రస్ట్ గట్టు రాజేందర్, భారతాల రాజసాగర్, గీత, వడ్ల గట్ట శంకర్, వడ్ల గట్ట గోపి, స్వాతి, పెద్ది శ్రీనివాస్, ఎలి మెల్లి సత్యనారాయణ,రాజేష్, సత్యనారయణ, హరిత, రాజేందర్, ప్రవీణ్, వనజ, ప్రవీణ్ అర్చకులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయికి ఎదగాలి

### సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

కరీంనగర్ టౌన్, అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి):ఖో ఖో క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని కరీంనగర్ జిల్లా ఖో ఖో అసోసియేషన్ అధ్యక్షులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో జిల్లా ఖో ఖో అసోసియేషన్



ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి సీనియర్ మహిళలు పురుషుల ఖో ఖో జట్ల ఎంపిక పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన సుడా చైర్మన్ క్రీడాకారులను పరిచయం చేసుకుని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ క్రీడలతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, ఉన్నత స్థాయికి ఎదిగేందుకు అవకాశం ఏర్పడుతుందని అన్నారు. గతంలో జిల్లా క్రీడాకారులు విశేష ప్రతిభ చాటి జిల్లా క్రీడ పతాకాన్ని అంతర్జాతీయ స్థాయిలో రెపరెపలాడించారని మున్ముందు మరింత మంది అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని అన్నారు. నిత్య శిక్షణతోనే క్రీడల్లో రాణించేందుకు అవకాశాలు ఉంటాయని అన్నారు. జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి వి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ జిల్లా క్రీడాకారులు రాష్ట్రస్థాయి క్రీడల్లో విజేతలుగా నిలిచేందుకు కృషి చేయాలన్నారు. ఖో ఖో క్రీడలో కరీంనగర్ కు మంచి పేరు ఉందని గుర్తు చేశారు. ఈ పోటీల్లో కరీంనగర్, జగిత్యాల, సిరిసిల్ల జిల్లాల నుంచి 225 మంది క్రీడాకారులు హాజరయ్యారు. వీరికి ఖో ఖో క్రీడను నిర్వహించి రాష్ట్రస్థాయిలో పాల్గొనే శిక్షణ శిబిరానికి 20 మంది మహిళలను, 20 మంది పురుషులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య ప్రధాన కార్యదర్శి భాషా బోయిన వేణుగోపాల్, జిల్లా ఖో ఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వై మహేందర్ రావు, సంఘ ఉపాధ్యక్షులు కరీంనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి, కోశాధికారి చిట్టి తిరుపతిరెడ్డి, జగిత్యాల జిల్లా సంఘ ప్రతినిధి డాక్టర్ ఏ రవీందర్, సిరిసిల్ల జిల్లా సంఘ ప్రతినిధి ఎస్కే మోహినిద్దీన్, కరీంనగర్ జిల్లా సంఘ సభ్యులు వి సూర్యప్రకాశ్, కట్ట సంతోష్, వి శ్రీలత, రేణుక, యోగేష్, కరుణాకర్, అశోక్, రాజబాబు, అంతర్జాతీయ ఖో ఖో క్రీడాకారులు పందుగ ఆనంద్, వెంకటేష్, రాజు, జలంధర్, కోచ్ ఈ నరేష్, వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు. పోటీల ముగింపు సమావేశానికి పెద్దపల్లి జిల్లా యువజన క్రీడ శాఖ అధికారి ఏ సురేష్ ,సీనియర్ వాలీబాల్ క్రీడాకారుడు ఏ లక్ష్మణ్, మానకొండూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ టి రమేష్ లు హాజరై ఎంపికైన క్రీడాకారులను అభినందించారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

### మానవత్వం చాటుకున్న కాంగ్రెస్ నాయకుడు రాంనారాయణ

ధర్మారం,అక్టోబర్19(ప్రజా జ్యోతి న్యూస్): ధర్మారం మండలం కొత్తూరు గ్రామంలో నెరువట్ల పెద్ద లచ్చయ్య (తండ్రి బాలరాజు)కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు.వారి కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు కొక్కుల రాంనారాయణ అండగా నిలిచారు.ఆదివారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మృతుడు లచ్చయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం బాధిత కుటుంబానికి కొక్కుల రాంనారాయణ తనవంతుగా 50 కిలోల బియ్యాన్ని అందించి మానవత్వం చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాంపెల్లి పోచయ్య,సీనియర్ నాయకులు నెరువట్ల మల్లయ్య,మేకల కుమార్, భూక్య రమేష్ నాయక్, నెరువట్ల పెద్ద రాజయ్య, నెరువట్ల చిన్న రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.



## శాస్త్రీయ దృక్పథంతో అశాస్త్రీయ సవాళ్లను చేదించాలి

### -జన విజ్ఞాన వేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ

వేములవాడ, అక్టోబర్ 19, (ప్రజాజ్యోతి): వేములవాడలో జన విజ్ఞాన వేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా వార్షిక సమావేశం జిల్లా అధ్యక్షులు సిలివేరి సంపత్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా చెలిమెల రాజేశ్వర్గారు మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక శాస్త్ర ప్రచారం చేస్తూ సామాజిక రుగ్మతను తొలగించే ప్రయత్నం చేస్తుందన్నారు. ముఖ్యంగా విద్యా, వైద్యం, అనేక సామాజిక సమస్యలపై అహర్నిశలు పోరాడుతూ సామాన్య ప్రజానీకానికి సైన్స్ ఫలాలు అందాలని కోరుకుంటుందన్నారు భారతదేశం ఇంకా అభివృద్ధి చెందిన దేశం గానే మనం చెప్పుకోవడం అనేది గమనార్హం అన్నారు. దీనికి ప్రధాన కారణం సైన్స్ పట్ల భారతదేశ కృషి ఆశించిన స్థాయిలో లేకపోవడం, ప్రపంచ దేశాల్లో నోబెల్ బహుమతి పొందడంలో మన దేశం చాలా వెనుకబడిపోయిందన్నారు. ఇంతవరకు భారతదేశం నుంచి నోబుల్ ప్రైజ్ పొందినవారని, భారత సంతతికి చెందినవారు నలుగురు మాత్రమే ఉన్నారన్నారు. భారతదేశంలోని జ్ఞానవంతులను శాస్త్రవేత్తలను ప్రభుత్వాలు ప్రోత్సహించవలసిన అవసరం ఎంతో ఉందని అన్నారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు రావుల వరప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచంలోనే చాలా దేశాలు శాస్త్ర సాంకేతిక రంగంలో అభివృద్ధి చెందుతూ ఉంటే భారతదేశ ఇంకా మూఢనమ్మకాలు అజ్ఞాన అంధకార భావాలను ప్రచారం చేస్తూ వైజ్ఞానిక దృక్పథానికి దూరం ఉంటుందన్నారు. ఇది మరిన్ని సామాజిక సమస్యల కారణమవుతుందని, కావున ప్రజాసైన్స్ ఉద్యమకారులు, ఉపాధ్యాయులు విద్యామంతులు, మేధావులు అందరు కూడా జనవిజ్ఞాన వేదికలో భాగమై ప్రజలను మరింత చైతన్యం చేస్తూ ఒక వైజ్ఞానిక సమాజాన్ని నిర్మించాలని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షులు సంపత్ కుమార్ మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక సామాన్య ప్రజానీకాన్ని చైతన్యవంత



సమాజంగా శాస్త్రీయ సమాజంగా మార్చడానికి అనేక కార్యక్రమాలు చేస్తూ ఉందని, అందులో చెకుముకి టాలెంట్ టెస్ట్ బాల్య దశ నుంచే శాస్త్రీయసభవాన్ని పెంపొందిస్తుందన్నారు. దీనిని విద్యార్థులందరూ ఉపయోగించుకోవాలని కోరారు. మహేందర్ రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ చెకుముకి మాసపత్రిక విద్యార్థులకు ఎంతో విజ్ఞానాన్ని పంచుతుంది కాబట్టి అందులో సైన్సు సంబంధించిన ఆవిష్కరణకు సంబంధించిన అనేక విషయాలు విద్యార్థులకు తెలుసుకోవచ్చన్నారు.కాబట్టి చెకుముకి పత్రికను అందరు చదవాలని కోరారు. అనంతరం రాజన్నసిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి పారం లక్ష్మీనారాయణ కార్యదర్శి నివేదిక సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు గుర్రం అంజనేయులు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు సి.రామరాజు, రాష్ట్ర బాధ్యులు సంపతి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు బక్క గోపాల్, ద్యావనపల్లి శ్రీహరి, గంప లక్ష్మీనారాయణ,జిల్లా కోశాధికారి మెడపట్ల కిషన్, జిల్లా కార్యదర్శి రాజలింగం జన విజ్ఞాన వేదిక సభ్యులు : విజయ్ కుమార్,ఉత్తమ్ కుమార్ శంకర్, రాజి రెడ్డి, పందుగు రాజు, జింక శ్రీధర్, ప్రేమ్ సాగర్, నీరటి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వం

### కార్మికులందరూ పోరాటాలకు సిద్ధం కావాలి: సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు




తంగళ్ళపల్లి, అక్టోబర్ 19:(ప్రజా జ్యోతి): తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ , వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాజన్న సిరిసిల్ల జిల్లా 4వ మహాసభలు తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ఫ్రెండ్స్ క్లబ్ హాల్లో యూనియన్ జిల్లా అధ్యక్షులు మల్యాల నర్సయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిన్నటి ప్రమాదంలో మరణించిన తంగళ్ళపల్లి మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన పంచాయతీ కార్మికుడు దాచారం భూమయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం 2 నిమిషాల మౌనం పాటించి సంతాపం తెలిపారు.ముఖ్య అతిథిగా హాజరైన సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ ఉద్యోగులు, కార్మికులు ప్రజా సేవలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, వీధి లైట్లు, హరితహారం, వైకుంఠధామాలు, పల్లె ప్రకృతి వనాలు నిర్వహణతో పాటు ఎన్నికల వంటి ప్రభుత్వ కార్యక్రమాల్లోనూ వీరు అహర్నిశలు పనిచేస్తున్నారని తెలిపారు.కరోనా, డెంగ్యూ, మలేరియా వంటి అంటువ్యాధులు వచ్చినప్పటికీ ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ఈ కార్మికులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సేవలందించారని పేర్కొన్నారు. అయితే ఇలాంటి కార్మికుల సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరిస్తోందని ఆయన విమర్శించారు.పంచాయతీ సిబ్బందికి నష్టదాయకమైన మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు, జీవో నెం. 51 సవరణ, కేటగిరీల కొనసాగింపు, వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత, పర్మినెంట్ నియామకాలు, ఇ.ఎస్.ఐ, పి.ఎఫ్, ఇన్సూరెన్స్, ఇళ్ల స్థలాలు, స్పెషల్ స్టేటస్ వంటి అనేక సమస్యల పరిష్కారానికై పెద్ద ఎత్తున పోరాటాలు చేపడతామని తెలిపారు.జిల్లాలోని గ్రామ పంచాయతీ ఉద్యోగులు, కార్మికులందరూ ఐక్యంగా పాల్గొని తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు.అనంతరం 33 మందితో కూడిన జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు ప్రకటించారు.జిల్లా గౌరవాధ్యక్షులుగా కోడం రమణ, అధ్యక్షుడిగా బుర్ర శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా మల్యాల నర్సయ్య, ఉపాధ్యక్షులుగా అన్నల్దాస్ గణేష్, వర్కోలు మల్లయ్య, అక్కల అంజయ్య, లోకిని శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా నారాపురం నర్సయ్య, సందెల మహేష్, మామిడి నరేష్ లతో పాటు మండలాల అధ్యక్షులు కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు.

## సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల అర్బన్, అక్టోబర్ 19,ప్రజాజ్యోతి: జగిత్యాల అర్బన్ రూరల్ మండలాలకు చెందిన 62 మందికి సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 15 లక్షల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు జగిత్యాల మోతే రోడ్డు



పార్టీ కార్యాలయం లో పంపిణీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు యూత్ నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన రంగం రాష్ట్ర 4, వ మహాసభలను విజయవంతం చేయండి

**-జిల్లా సిఐటియు పిలుపు**

**కోనరావుపేట: అక్టోబర్.19(ప్రజా జ్యోతి):** కోనరావుపేట మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన రంగం రాష్ట్ర 4 వ మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా సిఐటియు ఆధ్వర్యంలో పోస్టర్ విడుదల చేశారు ఈనెల 26, 27 వ రోజున రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో జరిగే రాష్ట్ర నాలుగో మహాసభలను జిల్లాలోని మధ్యాహ్న భోజన కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా మధ్యాహ్న భోజన రంగం సంఘం సిఐటియు కార్మికులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు మేం అధికారంలోకి వస్తే కనీస వేతనం పది వేల రూపాయలు ఇస్తామని మాట ఇచ్చి అధికారంలోకి వచ్చి ఇప్పటికీ 22 నెలలు గడుస్తున్న ఇచ్చిన మాట నిలబెట్టుకోక పోవడంలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి మధ్యాహ్న భోజన కార్మికులకు



పదివేల రూపాయలు అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా సిఐటియు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా మధ్యాహ్న భోజన రంగం కార్యదర్శి గురిజాల శ్రీధర్, మరియు మధ్యాహ్న భోజన కార్మికులు మ్యకల కవిత, బాల మని, రాధా, పద్మ, దేవవ్వ, శంకరవ్వ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి ఆలయానికి వస్తా

**-క్యాబినెట్‌లో జరిగిన ప్రతీ అంశాన్నిచెబుతా-మీరే డేట్ టైమ్ చెప్పండి**

**-మాజీ మంత్రి హరీష్ రావు కు రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సవాల్**

**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 19( ప్రజాజ్యోతి):** సిద్దిపేట వెంకటేశ్వర స్వామి ఆలయానికి రానున్న శనివారం వస్తా. నా తల్లిదండ్రులపై ప్రమాణం చేసి, క్యాబినెట్‌లో జరిగిన ప్రతి అంశాన్ని స్వామి సాక్షిగా చెబుతా," అని మంత్రి అడ్లూరి మాజీ మంత్రి హరీష్ రావ్ కు సవాలు విసిరారు. రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాజీ మంత్రి హరీష్ రావు చేసిన వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. ఆదివారం కరీంనగర్ లో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి అడ్లూరి మాట్లాడుతూక్యాబినెట్‌పై అవహేళన చేయడం హరీష్ రావు కు తగదన్నారు. రాష్ట్ర క్యాబినెట్‌లో ప్రజా సంక్షేమం, విద్య, బీసీ రిజర్వేషన్లు, దళిత సంక్షేమం వంటి అంశాలపై లోతుగా చర్చ జరిగిందని మంత్రి తెలిపారు. "దళిత, బీసీ, బలహీన వర్గాలకు ప్రాధాన్యం ఇచ్చే క్యాబినెట్ ఇది. అలాంటి క్యాబినెట్‌పై 'దండుపాళ్యం' అని అవహేళన చేయడంసరైంది కాదన్నారు. గత 10 ఏళ్ల పాలనలో జరిగిన పాపాలు, మోసాల గురించికవిత చేసిన వ్యాఖ్యలపై ముందు సమాధానం చెప్పాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కోట్ల రూపాయల అవినీతికి బాధ్యులు ఎవరు? ముందు దానికి సమాధానం చెప్పాలన్నారు. "2004 ముందు నీ ఆస్తులు ఎంత 2023 నాటికి ఆస్తులు కోట్లకు మించి అమాంతంగా ఎలా పెరిగాయని ప్రశ్నించారు. రబ్బరు



చెప్పులు వేసుకున్న హరీష్ రావు కోట్ల ఆస్తులు సంపాదించారని పత్రికలే రాశాయి," అని వ్యాఖ్యానించారు. దళితులు, బీసీలు క్యాబినెట్‌లో ఉండటం హరీష్ రావుకు మింగుడుపడడం లేదన్నారు. గతంలోమాజీ ఉప ముఖ్యమంత్రి రాజయ్య,మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌లను కూడా మీరు అవమానించారు," అని అడ్లూరి వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం దళితులకు, బలహీన వర్గాలకు ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడంపై మా చిత్తశుద్ధిని ప్రశ్నించడం తగదన్నారు. ఆ తీర్మానాల సమయంలో కేసీఆర్ అసెంబ్లీకి ఎందుకు రాలేదు?" అని అడ్లూరి ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో డప్పు కొట్టింది, గజ్జె కట్టింది మేమే. దళిత, బీసీ వర్గాలు అంటే కేసీఆర్‌కు గిట్టవు. గత పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కార్యకర్తలే బీజేపీకి ఓటు వేయమన్నారు ఇది నిజం కాదా?" అని హరీష్ రావు ను ప్రశ్నించారు. మా కరీంనగర్ జిల్లాకు చెందిన నీటిని సిద్ధిపేటకు మళ్లించడం సరికాదన్నారు. ఇప్పటి కైనా నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హితవు పలికారు.

# ఘనంగా వెలిచాల జగపతిరావు వర్ధంతి

**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు యువసేన ఆధ్వర్యంలో కొత్తపల్లిలోని వెలిచాల ప్రజా కార్యాలయంలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, ప్రముఖ తెలంగాణ ఉద్యమ కారుడు వెలిచాల జగపతిరావు తృతీయ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, జగపతిరావు అభిమానులు, సన్నిహితులు, వెలిచాల రాజేందర్ రావు యువసేన ప్రతినిధులు వెలిచాల జగపతిరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. జగపతిరావు చేసిన సేవలను వారు స్మరించుకున్నారు. పేదల ఆత్మబంధువు గా పేరు తెచ్చుకున్నారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో జగపతిరావు కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో అగ్రగన్యుడు జగపతిరావు అనీ, ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులోనూ ప్రముఖ పాత్ర వహించిన ఘనత జగపతిరావుకే దక్కుతుందని పేర్కొన్నారు.




కరీంనగర్ ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా పనిచేసి ప్రజల మన్ననలు పొందిన ఏకైక నాయకుడు జగపతిరావు అని కొనియాడారు. పేదల పక్షపాతిగా పేదల సమస్యలను తన సమస్యలుగా భావిస్తూ వారికి ఎల్లవేళలా అండదండలు అందించిన మహానేత జగపతిరావు అని పేర్కొన్నారు. కరీంనగర్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అభివృద్ధిలో ఒక మాడల్ గా తీర్చిదిద్దారనీ, కరీంనగర్ ప్రజలు ఇప్పటికీ వాటిని గుర్తుపెట్టుకుంటున్నారని తెలిపారు. అనేకమంది నిరుద్యోగ యువకులకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించిన నేత జగపతిరావు అని గుర్తు చేశారు. ఎమ్మెల్యేగా ఎమ్మెల్సీగా మార్క్ ఫెడ్ చైర్మన్ గా ఏ పదవి చేపట్టినా పేదల పక్షపాతిగా వ్యవహరించారని పేర్కొన్నారు. నీతి నిజాయితీగా ప్రజలకు సేవలందించి వారి గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న ఏకైక నేత జగపతి రావు మాత్రమేనని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, జగపతిరావు అభిమానులు, వెలిచాల రాజేందర్ రావు యువసేన ప్రతినిధులు, వెలిచాల ప్రజా కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భీమా చేసి..ధీమాగా ఉండండి

**-మానకొండూర్ సీఐ బొలిమల్ల సంజీవ్**

**-బాధిత కుటుంబానికి చెక్కు అందజేత**




**మానకొండూర్ అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి):** ప్రతి ఒక్కరూ జీవిత భీమా చేసుకుని ధీమాగా ఉండాలని మానకొండూర్ సీఐ బొలిమల్ల సంజీవ్ అన్నారు. మానకొండూర్ మండలం గంగిపల్లి గ్రామంలో జమ్మికుంట శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బ్రాంచ్ ద్వారా మంజూరు అయిన రూ. 8,56,189 లక్షల విలువ గల చెక్కును ఆదివారం బాధిత కుటుంబానికి సీఐ సంజీవ్,ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సీఐ సంజీవ్,జమ్మికుంట బ్రాంచ్ మేనేజర్ బాలసాని సతీష్ లు మాట్లాడుతూ..కరీంనగర్ కు చెందిన బాలసాని రాము నగరంలోని లక్ష్మినగర్ లో అద్దె ఇంట్లో నివాసం ఉంటూ జమ్మికుంట శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సీనియర్ డిఓ కోడూరి వేణుగోపాల్ ద్వారా ఏఐపి పాలసీ 15 సంవత్సరాలకు తీసుకున్నారని తెలిపారు. ఒక్కో సంవత్సరానికి రూ. 16,352 విలువ గల పాలసీని చేశారు. పాలసీ తీసుకున్నాక దురదృష్టవశాత్తు ఆరు నెలల్లో రాము మరణించడం జరిగిందన్నారు. నామిని అయిన రాము భార్య బాలసాని లత శ్రీకి రూ. 4,78,189 బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. అంతే కాకుండా ప్రతి నెల నామిని లతశ్రీకి రూ. 2,250 పెన్షన్ రూపంలో 168 నెలల పాటు అంటే 14 సంవత్సరాలు రూ. 3,78,000 పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని వివరించారు. నామినికి వచ్చిన మొత్తం రూ. 8,56,189 ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి వ్యక్తి తన కుటుంబ ఆర్థిక స్థోమతకి తగినంత భీమా ఉండాలని, భీమా చేస్తే కుటుంబానికి ధీమా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గంగిపల్లి ప్రజాప్రతినిధులు మాషం సాగర్,రంగు భాస్కరా చారి,పంజాల శ్రీనివాస్ గౌడ్,వాల అంజుత్ రావు,తాళ్లపల్లి సంపత్ గౌడ్,రెడ్డి సంపత్ రెడ్డి,బొద్దు రాకేష్ యాదవ్,రావుల శ్రీనివాస్ గౌడ్,ఉయ్యాల పర్శరాములు గౌడ్,జమ్మికుంట బ్రాంచ్ ఏబిడిఎం బొద్దు అనిల్,డిఓలు కోడూరి వేణుగోపాల్,గట్టు శ్రీధర్,గాజుల తిరుపతి,సేల్స్ ఆఫీసర్స్ కీసరి సదానందం,అరిగె సదానందం,గాలిపెల్లి అంజి,చిలువేరి కుమారస్వామి,బండి కుమార్,పుదరి మహేష్,రంగు సంపత్ గౌడ్,మోహన్ రెడ్డి,బోయిని వెంకటేష్ లు,బీఆర్ఎస్ నాయకులు ఇడుమాల సంపత్,మూల కరుణాకర్ గౌడ్,యాదవ సంఘం అధ్యక్షుడు జిల్లల్ల పర్శరాములు యాదవ్,కాంగ్రెస్ నాయకులు రావుల పెద్ద రవి,ముక్కెర సతీష్,గ్రామస్తులు,శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కస్టమర్స్ పాల్గొన్నారు.

# చేరికలుజి

**గోదావరిఖని , అక్టోబర్ 19(ప్రజా జ్యోతి) :** బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు అంతర్గాం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు భాను తిరుపతి నాయక్,మండల అధ్యక్షులు హనుమాన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి రామగుండం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ హాజరై వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ అందరం కలిసికట్టుగా పనిచేస్తే రామగుండం నియోజకవర్గంలోని ప్రతి గ్రామం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంతర్గం గ్రామ ఉప సర్పంచ్ ధారవేణిసంతోష్,తమ్మనవేని మణికుమార్,అజయ్,ప్రవీణ్ మండల అధ్యక్షులు హనుమాన్ రెడ్డి,భానోత్ తిరుపతి నాయక్,కంపెల్లి సంతోష్,ఎం ఎస్ యూ ఐ మండల ప్రెసిడెంట్ ప్రశాంత్ పాల్గొన్నారు.



# రాజన్న సేవలో శృంగేరి పీఠాధిపతి

**-పూర్ణకుంభంతో అర్చకుల స్వాగతం**





**వేములవాడ, అక్టోబర్ 19 ప్రజా జ్యోతి:** ధర్మ విజయ యాత్రలో భాగంగా శృంగేరి పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విధుశేఖరభారతిమహాస్వామి వారికి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు ఆదివారం పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాజన్నకు శ్రీ శ్రీ శ్రీ విధుశేఖర భారతి మహాస్వామి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కోటిలింగాల దర్శనం చేసుకున్నారు. ఆలయ విస్తరణ, అభివృద్ధి వ్యాప్తి పరిశీలించారు.కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్, కలెక్టర్ ఎం హరిత, ఎస్పీ మహేష్ బి గితే, ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి,ఆలయ ఈవో రమాదేవి, వేములవాడ ఆర్డీవో రాధాభాయ్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, తహసీల్దార్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత..ఒకరు అరెస్ట్

**కరీంనగర్ క్రైం,అక్టోబర్ 19,ప్రజాజ్యోతి:**మానేరు నది నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను కరీంనగర్ రూరల్ పోలీసులు ఆదివారం పట్టుకున్నారు,కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం సుల్తానాబాద్ మండలానికి చెందిన గుండెటి దేవేందర్ తన ట్రాక్టర్ లో అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా బొమ్మకల్ గ్రామం వద్ద ఆదివారం కరీంనగర్ రూరల్ పోలీసులు పట్టుకున్నారు.నిందితుడి పై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచనున్నట్లు సిఐ తెలిపారు, అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.



## ఘనంగా పాత్రికేయుని జన్మదిన వేడుకలు



**జమ్మికుంట, అక్టోబర్19( ప్రజాజ్యోతి ) :** హుజూరాబాద్ పట్టణానికి చెందిన పాత్రికేయులు జూపాక శివమణి జన్మదిన వేడుకలు హుజూరాబాద్ పట్టణంలో తోటి పత్రిక విలేకరుల ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథులుగా బీసీ ఆజాదీ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు చిలుకమారి శ్రీనివాస్,పలువురు పాత్రికేయులు హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి,కేక్ కట్ చేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...జూపాక శివమణి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని,పాత్రికేయ రంగంలో రాణించి పేరు ప్రఖ్యాతులను పొంది, ప్రజా సమస్యలపై గళమెత్తాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాత్రికేయులు ఇప్పకాయల సాగర్, ఇప్పలపల్లి నరేష్,ఇల్లందుల నవీన్,బీసీ నాయకులు వేముల రమేష్, రాహుల్,ప్రశాంత్,అనిల్, చంద్రమౌళి లతోపాటు తదితరులు పాల్గొన్నారు..

# శృంగేరి పీఠాధిపతి కి స్వాగతం పలికిన పొన్నం ప్రభాకర్,ఆది శ్రీనివాస్





**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి ):** ధర్మ విజయ యాత్రలో భాగంగా ఆదివారం వేములవాడ చెక్కపెల్లి బస్ స్టాప్ వద్ద శృంగేరి పీఠాధిపతి జగద్గురు శ్రీ శ్రీ శ్రీ విధుశేఖర భారతి మహాస్వామి సాదర స్వాగతం పలికిన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్, కలెక్టర్ ఎం హరిత, ఎస్పీ మహేష్ బి గితే, ఈఓ రమాదేవిపూర్ణకుంభం తో శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అర్చకులు స్వాగతం పలికారు.

# రాజకీయాలను శాసించేస్థాయికి యాదవులను చైతన్యపరుస్తాం

**-ఆదివారం మద్యం, మాంసం ముట్టమని తీర్మాణం-యాదవులు రాజకీయ శిక్షణతరగతుల్లో పాల్గొనాలి**

**-యాదవసంఘాల ఉమ్మడి జిల్లా కన్వీనర్ కొమురయ్య**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, అక్టోబర్19, (ప్రజాజ్యోతి):** రాబోయే స్థానిక ఎన్నికల్లో అధిక సంఖ్యలో యాదవులను నిలబెట్టి గెలిపించుకుంటామని ఉమ్మడి కరీంనగర్ జిల్లా యాదవ సంఘాల కన్వీనర్ సొగాని కొమురయ్య అన్నారు. ఆదివారం ప్రెస్ క్లబ్బులో జిల్లా అధ్యక్షుడు మేకల మల్లేషం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, రాజకీయాలను శాసించేస్థాయికి యాదవులను సంఘటితం చేస్తామని ధీమావ్యక్తం చేశారు. జనాభా పరంగా 22శాతం యాదవులు ఉన్నారని, కానీ రాజకీయ అవకాశాలు మాత్రం లభించడంలేదని అభిప్రాయపడ్డారు. ఎన్నికల్లో పోటీపడాలనుకుంటున్న యాదవ ఔత్సాహికులకు ఎన్నికల్లో గెలవడమెలా అనే విషయమై మోటివేటర్సుతో శిక్షణ తరగతులు ఏర్పాటు చేశామన్నారు. ఈనెల 24న శుక్రవారం కరింనగర్ చెంజర్ల వద్దగల ఫాంహౌజులో ఉదయం 10నుండి సాయంత్రం 4గంటల వరకు శిక్షణతరగతులు జరుగుతాయన్నారు. ఎన్నికల్లో పోటీపడాలనుకుంటున్న యాదవ నేతలు శిక్షణ తరగతుల్లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ప్రతీ ఆదివారం యాదవులేవరు కూడా మద్యం, మాంసం ముట్టవద్దని కోరారు. ఈ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ సందనవేన రాజేందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతియాదవ్, దుండు రాజయ్యయాదవ్, తమ్మడబోయిన ఓదెలు, కుమార్ యాదవ్, నాగారపు సత్యనారాయణ, చిలారపు పర్వతాలు, మేకల రాజేందర్, అట్ల సాగర్, రాజం మహంతక్రిష్ణ, పోసాని శ్రీనివాస్ యాదవ్, ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, బత్తిని లక్ష్మన్, గొడుగు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# రోడ్డు ప్రమాదంలో గ్రామపంచాయతీ సిబ్బంది మృతి

**తంగళ్ళపల్లి, అక్టోబర్ 19:(ప్రజా జ్యోతి):** తంగళ్ళపల్లి మండలంలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన దాచారం భూమయ్య (54) రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుడు గ్రామపంచాయతీలో మల్టీపర్పస్ వర్కర్ గా పనిచేస్తున్నాడు.శనివారం సాయంత్రం 5 గంటల సమయంలో భూమయ్య గ్రామపంచాయతీ ట్రాక్టర్ లో చెత్తను దంపింగ్ యార్డ్ వద్ద వదిలి తిరిగి వస్తుండగా హనుమాన్ గుడి సమీపంలో రోడ్డుపై కుక్క అడ్డంగా రావడంతో దానిని తప్పించబోయి ట్రాక్టర్ కరెంటు స్తంభాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో భూమయ్యకు తలకు, ఛాతికి, కాలికి తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.మృతుడి భార్య దాచారం లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఉపేంద్ర చారి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



# కేశవ స్వామి ఆలయంలో కుంకుమ పూజలు



**ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలంలోని బొప్పాపూర్ గ్రామంలో శ్రీ కేశవ స్వామి ఆలయంలో మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు.దీపావళి పర్వదినం సందర్భంగా గ్రామంలోని శివకేశ వ స్వామి వారల సన్నిధిలో అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు భక్తి శ్రద్ధలతో అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించి తమ భక్తిని చాటుకున్నారు. గ్రామ పురోహితులు రాచర్ల విశ్వనాథ శర్మ ఆలయ అర్చకులు కొండపాక శ్రీనివాస్ చార్యులు మహిళలచే వేద మంత్రాల తోకుంకుమ పూజలు జరిపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శివకేశవ ఆలయ భక్త బృందం సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

## సింగిల్ విండో చైర్మన్ గుండారం కృష్ణారెడ్డి

**ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి):**

ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సింగల్ విండో చైర్మన్ గుండారం కృష్ణారెడ్డి ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్, చెస్ డైరెక్టర్ వర్ష కృష్ణ హరి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, డైరెక్టర్ దొమ్మాటి నరసయ్య మండల కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ,చైర్మన్ వివిధ పార్టీల నాయకులు రైతులు పాల్గొన్నారు.



# బిసి 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం పోరాటము ఆగదు

## బీసీ ఉద్యోగస్తుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రవీందర్

**జమ్మికుంట, అక్టోబర్19(ప్రజాజ్యోతి ):**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ను అమలు చేసేంతవరకు పోరాటము ఆగదని బీసీ ఉద్యోగస్తుల సంఘము రాష్ట్ర అధ్యక్షుడు దబ్బేట రవీందర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి టంగుటూరి రాజ్ కుమార్, మండల అధ్యక్షుడు ఏ బూసి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పట్టణంలోని చాణక్య డిగ్రీ కళాశాల లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... ఈనెల 18న బీసీ జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన జమ్మికుంట బంద్ స్వచ్ఛందంగా, సంపూర్ణంగా జరిగిందని వారు తెలిపారు. ఈ బంద్ కు సహకరించిన వ్యాపార, వాణిజ్య సంస్థల, ప్రభుత్వ ,ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలకు, పట్టణ, మండల ప్రజలకు, కాంగ్రెస్, బిజెపి, సీపీఎం, సిపిఐ ,ఎస్సీ కుల సంఘ నాయకులకు, సహకరించిన ఇతర సంఘాల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 42 శాతం రిజర్వేషన్ ను అసెంబ్లీలో అన్ని పార్టీల మద్దతుతో తీర్మానం చేసి రాష్ట్ర గవర్నర్ కు పంపించడం చాలా సంతోషం అన్నారు. సుప్రీంకోర్టుకు అగ్రకులాలకు చెందిన ఒక వ్యక్తి బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వరాదని పిటిషన్ వేయడంతో కోర్టు కొట్టి వేయడం బాధాకరమన్నారు. అయితే అన్ని రాజకీయ పార్టీలు బీసీ రిజర్వేషన్ కు మద్దతు ఇస్తున్నందున, కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీ నాయకులతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి, కేంద్ర ప్రభుత్వాన్ని మోడీని ఒప్పించి పార్లమెంటులో బిల్లు పాస్ అయ్యే విధంగా చూడాలని కోరారు. లేనియెడల బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఈ పోరాటాన్ని ఇంకా ఉధృతం చేస్తామని వారు తెలిపారు. రాష్ట్రంలో,



కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీలతో సహా అన్ని రాజకీయ పార్టీలు బీసీ రిజర్వేషన్ కు మద్దతు ఇస్తున్నామని ప్రకటించారన్నారు. మరి ఈ పోరాటము ఏ పార్టీ పైన చేస్తున్నారని కొంతమంది మేధావులు మమ్మల్ని ప్రశ్నిస్తున్నారని వారు తెలిపారు. తమిళనాడు రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలకు 19 శాతం, బీసీలకు 50 శాతము మొత్తము 69 శాతం రిజర్వేషన్ అమలు జరుగుతుందన్నారు. అవసరమైతే ఆ రాష్ట్రంలో రిజర్వేషన్లు ఏ విధంగా అమలు చేస్తున్నారో ప్రత్యేకమైన కమిటీ వేసి ,దానిపై అధ్యయనం చేసి, తెలంగాణ రాష్ట్రంలో తప్పకుండా 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు సమ్మెట సదానందం, దాసరి రామ్మూర్తి గౌడ్, ధర్మల శంకర్ ,రావుల తిరుపతి, గండి రంజిత్ కుమార్, కైలాసకోటి సమ్మయ్య,రా చమల్ల రవి, బూరుగుపల్లి రాము, పసునూటి మల్లికార్జున్, బూరుగుపల్లి నాగరాజు, షనగొండ శ్రీనివాస్, రావుల రాజేందర్, రావుల అంజి తదితరులు పాల్గొన్నారు..

# హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో "స్నేహ మిలన్"




**చొప్పదండి, అక్టోబర్ 19(ప్రజా జ్యోతి):**

చొప్పదండి వరలక్ష్మి పంక్షన్ హాల్ లో హిందూ ఉత్సవ సమితి ముఖ్య కార్యకర్తలు,దాతల తో "స్నేహ మిలన్" కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. హిందూ ఉత్సవ సమితి రాబోవు కార్యక్రమాలు, చత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటు, రాంలీల కార్యక్రమం, జరిగిన కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించటంతో పాటు, హిందూ ఉత్సవ సమితి కోశాధికారి దండె మహేష్ వార్షిక ఆదాయ వ్యయాలను ప్రకటించగా సభ్యులందరు ఆమోదించారు.ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన రిటైర్డ్ డి సి ఓ గుర్రం ఇంద్రసేనా రెడ్డి మాట్లాడుతూ హిందూ సమాజ సంక్షేమమే ద్యేయంగా పట్టణంలో పలు కార్యక్రమాలు చేయడం, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం హిందువులు ఐకమత్యం అవుతున్నారని అనడానికి నిదర్శనం అని, హిందువులందరూ ఏకమై సనాతన ధర్మాన్ని కాపాడంలో బాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు పడకంటి క్రిష్ణ, వ్యవస్థా ప్రముఖ్ చేపూరి సత్యనారాయణ, హిందూ ఉత్సవ సమితి కన్వీనర్ ఎన్నం మునిందర్, రాంలీల కన్వీనర్ కటుకం మహేశ్, కో-కన్వీనర్ మోలుమురి రమేష్, కోశాధికారి దండే మహేష్ ఉత్సవ సమితి సభ్యులు సిరిపురం భూమయ్య, కొల్లూరి ఆనందం, దూస రాము, దండే లింగన్న, గుండేటి శివ శంకర్, గుర్రం రాంరెడ్డి, తొడుపునూరి లక్ష్మయ్య, ఓల్లాల కృష్ణ హరి, జగన్, పబ్బ సత్యనారాయణ, అనుమండ్ల సత్యం, బ్రహ్మణపెల్లి నాగరాజు, అనుపురం లింగయ్య, చల్ల అనూప్, అనుకారి సాయిక్రిష్ణ, గుర్రం సమర్ రెడ్డి, పుదరి మధు, శ్రీగాద హరీష్, గంగు సంపత్, జాగిరి రాజేందర్, కోటగిరి ప్రశాంత్, మేడి శ్రీనివాస్, దండే సత్యానందం, మోలుమురి అశోక్, అర్ధవెల్లి శ్రీనివాస్, సులువ సంతోష్, స్వర్గం మహేష్, వరుణ్, సిరిపురం గంగారాం, శ్రీనివాస్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదానంతో ఇద్దరికీ చూపు

## - తుంగలా మహేష్ కుటుంబం మానవీయ నిర్ణయం



**రామగిరి, అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి) :**నేత్రదానం మనిషి చేయగలిగే అతి పెద్ద సేవ అని క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్ పేర్కొన్నారు. కల్వచర్ల గ్రామానికి చెందిన తుంగలా మహేష్ మృతి చెందగా, ఆయన కుటుంబసభ్యులు భార్య రమాదేవి, తల్లిదండ్రులు బక్కమ్మ-సమ్మయ్య, తమ్ముడు సుధాకర్ నేత్రదానం చేయడానికి ముందుకు వచ్చారు. సెంటినరీ కాలనీ ఆఫ్ లయన్స్ క్లబ్ సదాశయ ఫౌండేషన్ సహకారంతో %శ్రీ% ఇద్దరు చూపు కోల్పోయినవారికి కొత్త వెలుగును మహేష్ కుటుంబ సభ్యులు నింపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్, డైరెక్టర్ గంట వెంకటరమణ రెడ్డి, సదాశయ ఫౌండేషన్ కార్యదర్శి లింగమూర్తి, సభ్యులు కాటం సత్యం, ఆకుల నారాయణ, బంగారి భూమయ్య, బెల్లాల వంశీ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక కర్షక యోధుడు లచ్చన్న గౌడ్ మృతి

## ముంబైలో కార్మిక ఉద్యమాలకు మార్గదర్శకులు

## హరిదాస్ నగర్ లో ఘన నివాళులు



**ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలం లోని హరిదాస్ నగర్ గ్రామానికి చెందిన లచ్చన్న గౌడ్ శనివారం కన్నుమూశారు .సిరిసిల్ల రైతాంగ పోరాట కాలంలో ఆయన స్ఫూర్తిదాయక పాత్ర పోషించారు. సిరిసిల్ల ప్రాంతంలో జరిగిన రైతాంగ ఉద్యమాలు ఆయన జీవితంపై గొప్ప ప్రభావం చూపాయి. ఉపాధి కోసం మహారాష్ట్రకు వలస వెళ్లిన లచ్చన్న గౌడ్ ముంబైలోని సాకినాక ప్రాంతంలో కష్టకారి యువజన సంఘం 1979లో స్థాపించారు .కార్మిక సమస్యలపై పరిష్కారానికి ఆయన చేసిన కృషి విశేషం. . తెలుగు వలస కార్మికుల విద్యాభివృద్ధి కోసం తాను నిర్మించుకున్న ఇంటిపైన మొదటి అంతస్తులో పాఠశాల ,గ్రంధాలయాన్ని ఏర్పాటు చేసి విజ్ఞానాన్ని పంచారు. కార్మిక హక్కుల కోసం ఆయన సాధించిన పోరాటం అనేక మందికి స్ఫూర్తి పూర్తిగా నిలిచింది. బడుగు బలహీన కార్మిక వర్గాల కోసం ముంబైలో తన పోరాటం సాగించారు . చిన్న వయసు వారినైనా పెద్దవారు అయినా అన్నా అని సంబోధిస్తూ ఉండేవాడిని పలువురు గుర్తు చేసుకున్నారు .ఇటీవల స్వగ్రామానికి వచ్చిన లచ్చన్న గౌడ్ తాటి చెట్టు మీద నుండి ప్రమాదవశాత్తు పడి గాయపడ్డారు కొన్ని నెలలు గా మంచానికి పరిమితమై చివరికి శనివారం తుది శ్వాస విడిచారు .గ్రామంలో తీవ్ర విషాదఛాయ అలుముకున్నాయి .మాజీ జెడ్పిటిసి చీటీ లక్ష్మణరావు, బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య, సద్ది లక్ష్మారెడ్డి ,జై గౌడ రాష్ట్ర అధికార ప్రతినిధి ముష్కం దత్తాద్రిగౌడ్ ,సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు జాగిరి పరుశురాములు గౌడ్ ,కొండ రమేష్ గౌడ్ ,బుర్ర ఉపేందర్ గౌడ్ పందిర్ల లింగం గౌడ్, కార్తీక్ గౌడ్, తదితరులు లచ్చన్న గౌడ్ మరణం పై ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

# పార్టీ విజయమే లక్ష్యంగా కష్టపడాలి

**చొప్పదండి, అక్టోబర్ 19(ప్రజా జ్యోతి):**

చొప్పదండి మండలం అర్నకొండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకురాలు, మాజీ ఉప సర్పంచ్ తమ్మడి అనిత శ్రీనివాస్ ,మాజీ వార్డ్ సభ్యులు కుక్కల స్వప్న శ్రీనివాస్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరితోపాటు పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులకు,ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేస్తున్న ప్రజా సేవకు ఆకర్షితులై ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా కష్టపడాలని, కష్టపడిన ప్రతి కార్యకర్త కు సముచిత స్థానం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# కానిస్టేబుల్‌ను చంపిన రియాజ్ ను ఎన్కౌంటర్ చేయాలి

**- కోరుట్ల నియోజకవర్గ రాష్ట్ర బీజేపీ నాయకులు డాక్టర్ రఘు**



**మెట్ పల్లి,అక్టోబర్ 19 ప్రజాజ్యోతిః** విధి నిర్వహణలో ఉన్న రక్షకభటుడిని అత్యంత రాక్షసంగా పొడిచి చంపిన హంతకుడు రియాజ్ ను వెంటనే ఎన్కౌంటర్ చేయాలి. శాంతి భద్రతల విషయంలో పోలీసుల ప్రాణాలకే రక్షణ కరువైన దుస్థితి తెలంగాణ రాష్ట్రంలో నెలకొనడం తీవ్ర విచారకరం. పాత నేరస్తుడిని విచారించేందుకు తీసుకు వెళుతుండగా శుక్రవారం నడిరోడ్డుపై విధి నిర్వహణలో ఉన్న కానిస్టేబుల్ ప్రమోద్ ను కత్తితో పొడిచి చంపడం రాష్ట్ర పోలీసు యంత్రాంగానికే సవాలుగా మారింది. ఇది కూడా ఎక్కడో అడవి ప్రాంతంలోనో, లేక మారుమూల పల్లెల్లో చోటు చేసుకున్నది అంటే సరే. కానీ నిజామాబాద్ మహా నగరంలో నడిరోడ్డుపై ఇంతటి దారుణం చోటు చేసుకుంది అంటే రాష్ట్ర ప్రభుత్వము ఉదాసీనత స్పష్టంగా కనిపిస్తోంది. అసలు ఆ నిందితుడికి మారణాయుధాలు ఎలా లభ్యమయ్యాయి..? ఇంతకుముందు ఇంకా ఎంతమందిని ఈ విధంగా చంపాడు. వెలుగులోకి రాని కేసులు ఇంకా ఎన్ని ఉన్నాయో. అన్ని కూడా వెలికి తీసి ఇంతటి క్రూరమైన మనస్తత్వం కలిగిన హంతకులను రాష్ట్ర పోలీసు యంత్రాంగం స్పందించి వెంటనే ఎన్కౌంటర్ చేయాలి.**ఓటు బ్యాంక్ రాజకీయాలు మానుకోండిః**రోడ్డుపై పిల్లి చనిపోతేనో, లేక కుక్క చనిపోతేనో స్పందించే జంతు ప్రేమికులు ఉన్నారు. కానీ, విధి నిర్వహణలో అత్యుత్తమ కర్తవ్యం నిర్వహిస్తున్న ఒక కానిస్టేబుల్ హత్యకు గురైతే స్పందించేందుకు మనసు రాకపోవడం విచిత్రం. అటు ఉద్యోగ సంఘాలు కానీ, ఇటు తోటి పోలీసు సంఘాలు కానీ, మానవ హక్కులు కానీ స్పందించకపోవడం చాలా బాధాకరం.చేతిలో మారణ ఆయుధాలు ధరించి తిరుగుతున్న వ్యక్తికి ఉగ్రవాదిని మించిన క్రూరమైన మనస్తత్వం ఉందనే విషయం ప్రతి ఒక్కరూ గ్రహించాలి. హంతకుడి కులము, లేక మతము చూసి భయపడకుండా, జరిగిన దుర్మార్గాన్ని ముక్తకంఠంతో ఖండించాలి. జరిగిన దారుణానికి జవాబు చెప్పాలి. బాధితులకు బాసటగా నిలవాలి. అదే మానవ ధర్మం.**కర్తవ్య నిష్ఠలో ప్రమోద్ ఆదర్శంః**ప్రాణాలకు తెగించి కర్తవ్య నిష్ఠ నిర్వహిస్తున్న ప్రమోద్ పోలీస్ యంత్రాంగానికి ఆదర్శం. నేరస్తులను పట్టుకోవడంలో ప్రమోద్ చేసిన సాహస చర్య పోలీసులందరికీ మార్గదర్శకం**ప్రభుత్వం ఆదుకోవాలిః**విధి నిర్వహణలో ఉన్న ప్రమోద్ ను అత్యంత క్రూరంగా చంపడం తీవ్రంగా కలచి వేస్తున్న అంశము. ఆ కుటుంబానికి ధైర్యం ప్రసాదించాలని భగవంతుడిని కోరుకుంటున్నాము. ఒక నరహంతకుడి చేతిలో హత్యకు గురైన ప్రమోద్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రెండు కోట్ల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించి, వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలి ఉగ్రవాద మనస్తత్వం కలిగిన నరహంతకుడు రియాజ్ ను ఎన్కౌంటర్ చేయడమే ప్రమోద్ కు నివాళి.విధి నిర్వహణలో ప్రాణాలకు తెగించి పోరాడిన ప్రమోద్ ఆత్మకు శాంతి కలగాలని డాక్టర్ రఘు పేర్కొన్నారు.

# పార్టీలు మార్చే వ్యక్తి వెంకన్న కాదు

**- వెంకన్నపై అనుచిత వ్యాఖ్యలు ఆపాలి! - దేవస్థానం అభివృద్ధి బీఆర్ఎస్ హయాంలోనే జరిగింది**

**- బిఆర్ఎస్ నాయకులు ఏకు సుభాష్, బొచ్చు వాసు**



**పరకాల, అక్టోబర్ 19, (ప్రజాజ్యోతి):** పరకాల పట్టణానికి చెందిన ప్రసిద్ధ శైవ క్షేత్రమైన శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీ హయాంలో జరిగిందని ఆ అభివృద్ధిని ఎవరు కాదన లేరని బిఆర్ఎస్ నాయకులు ఏకు సుభాష్, బొచ్చు వాసు పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ మాజీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు ఆలయ అభివృద్ధిలో నాలుగు పర్యాయాలు చైర్మన్ గా పని చేసి, భక్తుల మన్ననలు పొందిన వ్యక్తి. తాజాగా ఆలయానికి సంబంధించిన భూమి వ్యవహారాన్ని రాజకీయం చేస్తూ కొందరు వాస్తవాలు తెలియకపోయినా మాట్లాడే ధోరణిని ప్రదర్శిస్తున్నారు. ప్రస్తుత చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు ఆలయ అభివృద్ధిలో తమ పాత్రను వివరించకుండా, గత చైర్మన్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరం. బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు, ఆలయ అభివృద్ధిలో భాగంగా గందె వెంకటేశ్వర్లు చేసిన సేవలు పరకాల ప్రజల అందరికీ తెలుసు. ఆయన హయాంలో ఆలయ ఆదాయం గణనీయంగా పెరిగిందని, ఆర్థికంగా గుడి దృఢంగా నిలబడిన విషయం దేవస్థానం రికార్డుల్లో స్పష్టంగా ఉంది. ప్రస్తుతం గుడికి మీరు ఎంత సహాయం చేశారో, గందె వెంకటేశ్వర్లు కుటుంబం ఎంత సేవచేసారో గుడి రికార్డులు చెబుతాయి. ఆలయానికి తోడ్పాటు ఎవరిది అనేది పత్రికా ప్రకటనలకోసం కాదు, రికార్డులు ఒకసారి పరిశీలించుకోవాలని ప్రస్తుత చైర్మన్ రాజేశ్వరరావును సూటిగా ప్రశ్నించారు. రాజకీయ లబ్ధి కోసం పార్టీలను మార్చే వ్యక్తి వెంకటేశ్వర్లు కాదు. నోరు జాగ్రత్తగా ఉపయోగించాలని, దేవాలయ అభివృద్ధిలో భాగస్వాములపై తక్కువ మాట్లాడటం మీ విజ్ఞతకే వదిలేస్తున్నామని, చిల్లర వ్యాఖ్యల ద్వారా మీ గౌరవాన్ని కోల్పోకూడదని హెచ్చరించారు.

# జ్ఞాన జ్యోతి వెలుగులు ప్రతి ఇంట్లో వెలగాలి

**-పులిగిల్లలో ఇంటింటికి త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథ ప్రచారం -ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ సభ్యులు**



**నడికూడ అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి):** హనుమకొండ జిల్లా నడికూడ మండలం పులిగిల్ల గ్రామంలో దీపావళి పండగ సందర్భంగా ప్రతి ఇంట్లో జ్ఞాన జ్యోతి వెలుగులు వెలగాలని ఉద్దేశంతో విస్తృతంగా త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం నిర్వహిస్తున్నట్లు త్రైత సిద్ధాంతం ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ అధ్యక్షులు రావుల తిరుపతి తెలిపారు. దీపావళి పండుగను పురస్కరించుకొని ఆదివారం మండలంలోని పులిగిల్ల గ్రామంలో త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథాలను ఇంటింటికి జ్ఞాన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందు జ్ఞాన వేదిక అధ్యక్షులు దీపావళి గురించి మాట్లాడుతూ, గురువు తన జ్ఞానాగ్ని తోటి శిష్యుల తలలో జ్ఞాన జ్యోతి వెలిగించి యోగ మార్గంలో నడిపిస్తారని తెలిపారు. దీపావళి రోజున ఇంట్లో దీపాలు వెలిగించాలని అలాగే శరీరం బయట అంతట విశ్వాన్ని నడిపే పరమాత్మ శక్తికి గుర్తింపుగా ఇంటి బయట కూడా దీపావళి రోజు దీపాలు వెలిగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ అధ్యక్షులు రావుల తిరుపతి సభ్యులు సతీష్ చారి, రమేష్ చారి, కుమారస్వామి, గోపికృష్ణ, రామస్వామి, రాహుల్ చారి, శ్రావణ్ చారి, అభిరామ్ చారి, సిద్ధార్థ్ చారి, జ్యోతి, సరిత, చంద్రమ్మ, ప్రియాంక, పద్మ, సుమలత, దివ్య, ఆశ్రిత, అద్వితీయ, తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

# కేడల ఆన్వికి "నాట్య మయూరి" అవార్డు




**వరంగల్ సిటీ, అక్టోబర్ 19(ప్రజాజ్యోతి):**ఆలిండియా డ్యాన్స్ అండ్ మ్యూజిక్ ఫెస్టివల్ కాంపిటీషన్ లో వరంగల్ నగరంలోని రంగశాయిపేటకు చెందిన కేడల ఆన్వి ని ప్రతిష్టాత్మక "నాట్య మయూరి" అవార్డు వరించింది. నృత్యాలయ నాటక కళా సొసైటీ, సిరి ఆర్ట్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్రభారతి ఆడిటోరియంలో నిర్వహించిన పోటీల్లో ఆన్వి నృత్య ప్రదర్శన ఇచ్చి నాట్య గురువుల ప్రశంసలందుకున్నారు. ఈ పోటీల్లో ఆన్వి తన నాట్య గురువు ఎ.శివకుమార్ తో పాటుగా, తన తల్లిదండ్రులు కేడల అశ్విన్ డాక్టర్ అనూషతో కలిసి ఈ అవార్డును అందుకున్నారు. ఖిలా వరంగల్ పీఏసీఎస్ చైర్మన్ కేడల జనార్ధన్, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ ల మనుమరాలైన కేడల ఆన్వి "నాట్య మయూరి" అవార్డు అందుకున్న సందర్భంగా హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ సరిత, టీచర్లతోపాటు, మున్నూరుకాపు సంఘం, ఉద్యోగుల సంఘం ప్రతినిధులు, పలువురు కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపి, అభినందించారు.

# మృతుల కుటుంబాలకు అండగా నిలిచిన 'బండి సతీష్'



**దామెర, అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి):** మృతుల కుటుంబాలకు అండగా యువత రాష్ట్ర ప్రధానకార్యదర్శి తెలంగాణ ముదిరాజ్ మహాసభ,బిఆర్ఎస్ జిల్లా నాయకులు బండి సతీష్ ముదిరాజ్ నిలిచారు. దామెర మండలం ఊరుగొండ గ్రామానికి చెందిన అయిత కుమార్ గారి మాతృమూర్తి, గ్రామపంచాయతీ సపాయి కార్మికురాలు నర్సమ్మ ఇటీవల స్వర్గస్తు రాలైనందున తెలుసుకొని ఆవిడ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, కుమార్ ను వారి కుటుంభ సభ్యులను పరామర్శించి వారికి సహకరిస్తూ 50కిలోల బియ్యం అందించేశారు. ఈ కార్యక్రమం లో పోలెపాక రమేష్, పోలెపాక రాజేందర్, పోలెపాక ప్రవీణ్, పోలెపాక సునిల్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి బృందగీతాల పోటీల్లో ఓరుగల్లుకు ప్రథమ బహుమతి



**వరంగల్ సిటీ, అక్టోబర్ 19(ప్రజాజ్యోతి):** హైదరాబాద్ కూకట్పల్లిలోని పిఎన్ఎం హై స్కూల్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి జాతీయ బృంద గీతాల పోటీలలో బివిపి ఓరుగల్లు శాఖ రూరల్ విభాగం లో ప్రథమ బహుమతి సాధించినట్లు కార్యదర్శి కే. సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా సుమారు 30 పాఠశాలలో అర్బన్, రూరల్ కలిపి పాల్గొన్న పోటీలలో వరంగల్ నాగార్జున ప్రైమ్ స్కూల్ విద్యార్థులు ప్రథమ బహుమతి పొందారు. ఈ సందర్భంగా జరిగిన బహుమతి ప్రధానోత్సవంలో ప్రముఖ గాయకుడు టీ శరత్చంద్ర, బివిపి రీజినల్ సహాయ కార్యదర్శి ఈడీ నాగరాజు, రాష్ట్ర బాధ్యులు నాగేశ్వర్ గుప్తా, శివరామకృష్ణ, సదాశివరెడ్డి చేతుల మీదుగా మొమెంటోలు, సర్టిఫికెట్లు అందుకున్నారు.రాష్ట్రస్థాయిలోప్రథమబహుమతిఅందుకున్నందుకు గాను, విద్యార్థుల పాఠశాల కరస్పాండెంట్ ఏ వెంకటేశ్వర్లు, బివిపి అధ్యక్షుడు డాక్టర్ సుధీర్ కుమార్, కోశాధికారి బి వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు గోవిందరాజులు, అగర్వాల్, జాయింట్ సెక్రెటరీ సంతోష్ రెడ్డి, కన్వీనర్ సభ్యులు వసంత రామారావు, వివేకానంద ప్రసాద్, జైపాల్ రెడ్డి, దామోదర్, కమల మనోహర్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.